ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

మత్తు పదార్థాలపై స్పెషల్ డ్రైవ్

ఈ నెల 8 నుంచి 14 వరకు ప్రత్యేక తనిఖీలు

ఎక్కడ మత్తు పదార్థాలు ఉన్న సమాచారం ఇవ్వండి

మెదక్ ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ సీఐ గోపాల్

మెదక్, మే 10 (ప్రజా స్వరం): జిల్లాలో గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్టు జిల్లా ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ సి ఐ గోపాల్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ డిప్యూటీ కమిషనర్ హరికిషన్, జిల్లా ఈ ఎస్ శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు మెదక్ జిల్లా లో ఈ నెల 8 నుంచి 14 వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. జిల్లాలో ఎక్కడ గంజాయి, డ్రగ్స్, అల్ఫోజోమ్ వంటి మత్తు పదార్థాలు కలిగి ఉన్న వాడినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో ప్రతి రోజు స్పెషల్ డ్రైవ్ నిర్ణయిస్తున్నట్టు చెప్పారు. ఎక్కడైనా గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలు ఉన్నట్టు సంచారం ఇస్తే వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని చెప్పారు. యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉండేందుకు జిల్లాలో మత్తు విక్రయాల పై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాలు ఉంటే వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

బంజారాల కొవ్వొత్తుల ర్యాలీ

జవాన్ మృతికి సంతాపం

మెదక్, మే 10 (ప్రజా స్వరం) : భారత్, పాకిస్తాన్ దేశాల మధ్య జరిగిన యుద్ధంలో వీరమరణం పొందిన భారత సైనికుల పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని శనివారం మెదక్ జిల్లా బంజారా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మెదక్ పట్టణంలోని ఐబీ గెస్ట్ హౌస్ నుండి రాందాస్ చౌరస్తా వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీర మరణం పొందిన భారత సైనికులు భారతీయుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి పోతారని అన్నారు. పాకిస్తాన్ కావాలనే కవ్వింపు చర్యలకు పాల్పడుతుందని, భారత సైన్యం తలుచుకుంటే కేవలం ఐదు గంటల్లోనే పాకిస్తాన్ దేశాన్ని ఖతం చేయగలరన్నారు. పాకిస్తాన్ ఇప్పటికైనా తమ వక్ర బుద్ధిని మానుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లంబాడ హక్కుల పోరాట సమితి మెదక్ జిల్లా అధ్యక్షుడు గోపాల్ నాయక్, గిరిజన సంక్షేమ సంఘం మెదక్ నియోజకవర్గ అధ్యక్షులు శ్రీను నాయక్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు అశోక్ నాయక్, రమేష్ నాయక్ రంజిత్ నాయక్, సురేష్ నాయక్, గణేష్ నాయక్, శ్రీను నాయక్, సుభాష్ నాయక్, బాబు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

వీర జవాన్ కు ఘన నివాళి

నార్సింగి, మే 10 (ప్రజా స్వరం) : జమ్మూ కాశ్మీర్ లోని పాహెల్గాం లో పాకిస్తాన్ ఉగ్రవాదులు జరిపిన దాడికి ప్రతీకార చర్యగా భారత ప్రభుత్వం పాకిస్తాన్ పై చేస్తున్న దాడులను సమర్థిస్తూ పెద్ద తాండా అఖిల పక్ష నాయకులు ర్యాలీ నిర్వహించారు. దేశ రక్షణలో ప్రాణాలు కోల్పోయిన వీర జావాన్ ఎమ్. మురళీ నాయక్ కు జోహార్లు పలుకుతూ ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ మురళీ నాయక్ బలిదన్నాన్ని దేశ యువత ఆదర్శంగా తీసుకోవాలని, మురళీ నాయక్ ఆత్మ బలిదానం పై యావత్ సమాజం గర్వ పడుతుందని అన్నారు. పాకిస్తాన్ ఉగ్రవాద దుశ్చర్యలను మానుకోవాలని, భారత్ పై కవ్వింపు చర్యలకు పాల్పడినందుకే, భారత్ సైన్యం పాకిస్తాన్ కు తగిన బుద్ధి చెబుతుందని అన్నారు. పాకిస్తాన్ గతాన్ని మరిచి దుశ్చర్యలకు పాల్పడిందని, ఈ సారి ప్రపంచ పటం నుంచి పాకిస్తాన్ చెరిగిపోవడం ఖాయమని అన్నాను. తామందరమూ భారత ప్రభుత్వం చేపడుతున్న సైనిక చర్యలకు, సైన్యానికి పూర్తి మద్దతు తెలుపు తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు భాషా నాయక్, పీఏసీఎస్ డైరెక్టర్ భిక్యా నాయక్, మాజీ సర్పంచ్ చత్రియా నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు శంకర్ నాయక్, బీజేపీ గ్రామ ఉపాధ్యక్షుడు నితిన్, బీజేపీ నాయకుడు వసురాం నాయక్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



సీఎం రిలీఫ్ ఫండ్ అందజేసిన

బీజేపీ నాయకులు

నార్సింగి, మే 10 (ప్రజా స్వరం) : నార్సింగి మండల కేంద్రానికి చెందిన లబ్ధిదారునికి ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కును బీజేపీ మండల అధ్యక్షుడు శీర్ణ చంద్ర శేఖర్ శనివారం అందజేశారు. నార్సింగి పట్టణ కేంద్రానికి చెందిన తమ్మారెడ్డి ప్రశాంత్ రెడ్డి ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స పొందాడు.
సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకోగా మెదక్ ఎంపీ రఘునందన్ రావు సహకారం తో చెక్కు మంజూరు కాగా శీర్ణ చంద్ర శేఖర్, బీజేపీ నాయకుల తో పాటు లబ్ధిదారుని కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా చంద్ర శేఖర్ మాట్లాడుతూ రఘునందన్ రావు గతం లో ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు కూడా ప్రజలకు సేవ చేయడం లో ముందంజలో ఉన్నారని, ఇప్పుడు ఎంపీ అయ్యాక కూడా బాధితులకు బాసటగా నిలిస్తున్నారని అన్నారు. బీజేపీ, పార్టీ నాయకులు సదా ప్రజా సేవలో నిమగ్నమై ఉంటారని అన్నారు. అనంతరం తమ్మారెడ్డి ప్రశాంత్ రెడ్డి కుటుంబ సభ్యులు చెక్కును మంజూరుకు సహాయం చేసిన ఎంపీ రఘునందన్ రావు, మండల అధ్యక్షుడు చంద్ర శేఖర్, పార్టీ నాయకులకు కృతజ్ఞతలు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సత్య పాల్ రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు లింగా రెడ్డి, మైలారం లక్ష్మణ్, దాయం నరేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

జవాన్లకు మద్దతుగా అఖిలపక్షం ఆధ్వర్యంలో ర్యాలీ

నార్సింగి, మే 10 (ప్రజా స్వరం) : కాశ్మీర్ లోని పాహెల్గాం లో జరిగిన తీవ్రవాదుల చర్యకు ప్రతి చర్యగా "ఆపరేషన్ సిందూర్" తో భారత ప్రభుత్వం పాకిస్తాన్ పై జరుపుతున్న ప్రతీకార దాడులకు సమర్థిస్తూ మండల కేంద్రం లో అఖిల పక్ష నాయకుల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం దేశ రక్షణలో ప్రాణాలు కోల్పోయిన భారత్ జవాన్ల కొరకు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. పాకిస్తాన్ జెండాను ఈ సందర్భంగా దహనం చేసి, పాకిస్తాన్ కు వ్యతిరేకంగా పాకిస్తాన్ మూర్ధబాద్ అంటూ నినాదలు చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ పాకిస్తాన్ దుశ్చర్యలను తీవ్రంగా ఖండించారు. పాకిస్తాన్ ఇకనైనా తీవ్రవాద చర్యలను మానుకోవాలని, దాడులకు బాధ్యులైన మసూద్ అజ్జర్ తదితర ఉగ్రవాదులను భారత దేశానికి అప్పగించాలని డిమాండ్ చేశారు. భారత్ దేశం పై ఇకనైనా దాడులు మానుకోవాలని, లేక పోతే పర్యవాసానాలకు సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు.
గతంలో కూడా భారత దేశం తో యుద్ధానికి పోయి పాకిస్తాన్ ను రెండు ముక్కలుగా చేసుకున్నారని, ఈ సారి మాత్రం అలా చేస్తే ప్రపంచ పటంలో పాకిస్తాన్ అనే ఒక దేశం లేకుండా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అఖిల పక్ష నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.